క్లుప్తంగా

తాగునీటి సమస్య పరిష్కారం


బోరును బాగు చేయిస్తున్న కార్యదర్శి అప్పారావు

మెళియాపుట్టి: మండల కేంద్రంలోని హరిజన వీధిలో ఉన్న బోర్ మరమ్మతులకు గురికావడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి చర్యలు తీసుకున్నారు. బుధవారం పంచాయతీ కార్యదర్శి అప్పారావు బోరును బాగు చేయించారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా సర్పంచ్ లక్ష్మీ సహకారంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా


సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ గంగాధరం

పొందూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మద్యం అక్రమ రావాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ గంగాధరం అన్నారు. పొందూరు ఎస్ఈబీ స్టేషన్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మద్యం దుకాణాల సమీపంలో, అనుమానాస్పదంగా ఉన్నచోట్ల ముమ్మరంగా తనిఖీలు చేయాలని సూచించారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

ముగిసిన గ్రామదేవత ఉత్సవాలు


ఘటాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

హిరమండలం: సుబలయ గ్రామంలో గత పది రోజులుగా జరుగుతున్న గ్రామదేవత నీలామణి అమ్మవారి 8వ వార్షికోత్సవ ఉత్సవాలు (పెద్ద పండగ) బుధవారంతో ముగిశాయి. ఈ పండగలు ప్రారంభం రోజున గ్రామ దేవతకు గ్రామంలోకి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు గ్రామ దేవతను దేవర బుట్టలో కొలువుదీరారు. ఘటాలతో మహిళలు ఊరంతా మేళతాలతో ఊరేగించి అమ్మవారిని ఆలయానికి సాగనంపారు. ఆలయలంలో ముగ్రాటలతో చల్లదనం చేసి, మొక్కులు తీర్చుకున్నారు. పెద్దపండగ ముగింపు సందర్భంగా బంధువులు, స్నేహితులతో గ్రామం జనసంద్రంగా మారింది.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి


మాట్లాడుతున్న సిర్లి ప్రసాదరావు

కొత్తూరు: పోరాటాల ఫలితంగా తీసుకువచ్చిన కార్మిక చట్టాలను నేడు కేంద్ర ప్రభుత్వం నీరుగార్చేలా వ్యవహరిస్తోందని, భవిష్యత్ పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్లి ప్రసాదరావు పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా కొత్తూరులో బుధవారం సీఐటీయూ జెండాను ఎస్.ధనలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిర్ల ప్రసాదరావు మాట్లాడుతూ.. కేంద్రం ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేస్తూ కార్పొరేట్ సంస్థల యజమానులకు వత్తాసు పలుకుందన్నారు. మే డే దినోత్సవం కోసం వివరించారు. కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

హిరమండలం: మండల కేంద్రంలోని తపాల శాఖ (పోస్టల్) కార్యాలయంలో ఆధార్ సేవలు పునరుద్ధరించినట్లు సబ్‌పోస్టు మాస్టర్ వాన శ్రీనివాసరావు బుదవారం తెలిపారు. జిల్లా సూపరింటిండెంట్ ఆదేశాల మేరకు ఆధార్ సేవలు పునరిద్ధరించడం జరిగిందన్నారు. పుట్టిన తేదీ, చిరునామా, ఆధార్‌కు మొబైల్ నంబర్‌కు అనుసంధానం వంటి సేవలు అందజేస్తామన్నారు. ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు మండల సమావేశం

ఎల్.ఎన్.పేట: మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ గిరిబాల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి ఆధ్యక్షతన నిర్వహించనున్న మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తిసమాచారంతో హాజరు కావాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కో ఆప్షన్ సభ్యులు హాజరుకావాలని కోరారు.

అమ్మఒడి చల్లగా..!



శ్రీకాకుళంలోని హయాతినగరంలో ధర్మాన ప్రసాదరావు బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా జగనన్న అమ్మఒడి పోస్టర్‌తో ఓ చిన్నారి


అమ్మఒడి పథకంతో ఆనందంగా చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



సంవత్సరం	లబ్ధిదారుల సంఖ్య	జమ చేసిన మొత్తం
2019-20	2,39,902 (38 మండలాలు)	రూ.359.85 కోట్లు
2020-21	2,39,692 (38 మండలాలలు)	రూ.359.54 కోట్లు
2021-22	1,95,358 (30 మండలాలు)	రూ.293.37 కోట్లు
2022-23	1,90,500 30 (మండలాలు)	రూ. 285.75 కోట్లు

కొత్తూరు:

చదువుకు పేదరికం అడ్డుకాకూడదనే మహోన్నత ఆశయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి పథకానికి శ్రీకారం చుట్టి విజయవంతంగా అమలు చేశారు. 2020 జనవరిలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద పిల్లలు, డ్రాపౌట్స్ పాఠశాలల్లో చేరి చదువుల కల సాకారం చేసుకున్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం వర్తింపజేశారు. బడికి, కళాశాలలకు పిల్లలను పంపించిన తల్లుల బ్యాంకు ఖాతాలకు నేరుగా ఏడాదికి రూ.15 వేలు చొప్పున జమ చేశారు. జిల్లాలో నాలుగు విడతల్లో 8,65,452 మంది పిల్లల తల్లుల ఖాతాలకు రూ.1298.81 కోట్లు జమ చేసి ఆసరాగా నిలిచారు. ఈ పథకం ద్వారా బడుల్లో ప్రవేశాలు గణనీయంగా పెరిగినట్లు ఉపాధ్యాయులు, అధికారులు చెబుతున్నారు.

చదువుకు సాయం..



నాకు ఇద్దరు పిల్లలు. మూడో తరగతి చదువుతున్న కుమార్తె నవ్యశ్రీకి అమ్మఒడి పథకం వర్తించడంతో చదువుకు అవసరమైన పుస్తకాలు, ఇతర వస్తువులు కొనుగోలు చేస్తున్నాను.

– చింతాడ లక్ష్మి, విద్యార్థిని తల్లి, గులివిందలపేట, కొత్తూరు మండలం

భారం తప్పింది..



ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు చెల్లించే స్థోమత లేని వారికి జగనన్న అమ్మఒడి పథకం ఆసరాగా నిలుస్తోంది. నా చిన్నకుమారుడు గణ చంద్రశేఖర్‌నాయుడుకు పథకం వర్తించడంతో ఆర్థిక భారం తప్పింది.

– పి.వనతి, అమ్మఒడి లబ్ధిదారు, కొత్తూరు

ఆనందంగా ఉంది..



చదువులు భారంగా మారిన పరిస్థితిలో జగనన్న అమ్మఒడి పథకం నా పిల్లలకు వర్తించడం ఆనందంగా ఉంది. చదువుకు అవసరమైన వస్తువులు కొనడానికి, ఇతర అవసరాలకు ఈ సాయం పనికొస్తోంది.

– సేపాన నీలవేణి, అమ్మఒడి లబ్ధిదారు, కొత్తూరు

4 నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

ఆమదాలవలస: నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వేసేవారు, ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు ఈ నెల 4వ తేదీ నుంచి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బ్యాలెట్ సేకరణ, ఓటింగ్‌కు సంబంధించిన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జేసీ, ఆమదాలవలస ఎన్నికల ఆర్వో ఎం.నవీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల విధులకు హాజరయ్యే పీఓలు, ఏపీఓలు, మైక్రో అబ్జర్వర్లు, హోమ్ ఓటింగ్ పోలీస్ టీమ్, ఇతర టీమ్‌ల వద్ద ఈ నెల 4వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు బ్యాలెట్ ఓట్లు సేకరిస్తారని తెలిపారు. ఇతర పీఓలు, సెక్టార్ అధికారులు, ఇతర టీమ్‌లకు ఈ నెల 5వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసుకునేందుకు సదుపాయం కలిపించినట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది, ప్రైవేట్ డ్రైవర్లు, ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్లు, వీడియోగ్రాఫర్లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, ఎక్స్ సర్వీస్‌మన్‌లు, తదితరులకు ఈ నెల 6వ తేదీన అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రచార హోరు..


పొందూరు: పెనుబర్తి రోడ్డు షోలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు, గ్రామస్తులు


ఆమదాలవలస రూరల్: సీపానచంద్రయ్యపేటలో ప్రచారం నిర్వహిస్తున్న తమ్మినేని శ్రీరామ్మూర్తి


పొందూరు: పెనుబర్తి రోడ్ షోలో తమ్మినేని సీతారాం


బూర్జ: మదనాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చిరంజీవి నాగ్


ఎల్.ఎన్.పేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఫ్యాన్ గుర్తుపై ఓటేయ్యండి
- గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి

పొందూరు: ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం కోరారు. మండలంలోని మొదలవలస, ఖాజీపేట, పెనుబర్తి, దళ్లవలస, అలమాజీపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు షో నిర్వహించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందాలంటే మళ్లీ జగనన్ననే సీఎంను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు (రామారావు), జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, పార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ సునీల్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

- **ఎల్.ఎస్.పేట:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారని పాతపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి అన్నారు. మండల కేంద్రం నుంచి బొర్రంపేట గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్యామలాపురం పునరావాస కాలనీ, శ్యామలాపురంతోపాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే తపనతో అచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసేందుకు మరోసారి చంద్రబాబు సిద్ధం అవుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే సీఎం అమలు చేస్తున్న హామీలను చంద్రబాబు కొత్తగా అమలు చేస్తామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, జెడ్పీటీసీ కిలారి త్రినాథులు, పార్టీ అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.
- **బూర్జ:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తమ్మినేని సీతారాంను, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ కోరారు. మండలంలోని కేకే రాజపురం, ఏపీ పేట, మదనాపురం, జగన్నాథపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండల నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, మండల కన్వీనర్ల కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.
- **ఆమదాలవలస రూరల్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని సీతారాంను, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీలో గెలిపించాలని మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలోని సీపానచంద్రయ్యపేట, కుమ్మరిపేట, కంచరావువానిపేట, కణుగులవలస గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయాల కో ఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- **పాతపట్నం:** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదల ఆర్థిక స్థితిగతులను మార్చేశాయని, మరిన్ని పథకాలు అందాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటెయ్యాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓం శ్రీకష్ణ విజ్ఞప్తి చేశారు. పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని సత్యసాయినగర్, చర్లి వీధుల్లో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు లింగాల ఉషారాణి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జి.అప్పన్న, ఎంపీటీసీ పోలాకి రేణుక, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పొందూరు: ఖాజీపేటలో ప్రచారం నిర్వహిస్తున్న తమ్మినేని సీతారాం


పాతపట్నం: చర్లివీధిలో ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ, జెడ్పీటీసీ ఉషారాణి


ఎల్.ఎన్.పేట: శ్యామలాపురం పునరావాస కాలనీలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి హారతి ఇస్తున్న మహిళలు


బూర్జ: కేకే రాజపురంలో వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న చిరంజీవి నాగ్

టీడీపీ మేనిఫెస్టో బూటకం


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కొత్తూరు: టీడీపీ, జనసేన విడుదల చేసిన మేనిఫెస్టో పెద్ద బూటకమని పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు బూర్లె శ్రీనివాసరావు, గోగులు వరప్రసాదరావు అన్నారు. కొత్తూరులో బుధవారం విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మడం లేదన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో అమలు చేయాలంటే కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కూడా చాలదన్నారు. సంక్షేమ పథకాలు పేరుతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాశనం చేస్తున్నారని చెప్పిన చంద్రబాబు.. ఈ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే ఆర్థిక వ్యవస్థను నాశనం చేయవా అని ప్రశ్నించారు.

సీఎం జగన్ విడుదల చేసిన మెనిఫెస్టోపై ప్రజలకు నమ్మకం ఉందన్నారు. పార్టీ నాయకులు, సర్పంచ్‌లు సాధుబాబు, ధర్మారావు, ఎం.చక్రపాణి, వి.సూర్యనారాయణ, నాగేంద్ర, రంజిత్ వెంకటరావు, జి.వాసు, జె.రామకృష్ణ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

కొత్తూరు: మండలంలోని ప్రతి గ్రామంలోనూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని స్థానిక సీఐ ఆర్.వేణుగోపాలరావు కోరారు. మండలంలోని బలదలో బుధవారం రాత్రి ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో మద్యం, సారా అమ్మకాలు, రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. వివాదాలకు దూరంగా ఉండాలన్నారు. ఎస్ఐ ఎం.ఎ.అహమ్మద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల అందజేత


సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంఈఓలు

పాతపట్నం: విద్యార్థులు చిన్నతనం నుంచే సాంకేతిక విద్యను అలవర్చుకోవాలని పాతపట్నం ఎంఈఓ బి.శ్రీధర్ అన్నారు. పాతపట్నం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు సర్టిఫికెట్లను బుధవారం అందజేశారు. ఎంఈవో శ్రీధర్ మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ఐటీ విభాగంలో ఇంటర్న్‌షిప్ పూర్తి చేశారన్నారు. మీ-సేవ, టైపు, జిరాక్స్, కంప్యూటర్, జాబ్ వర్క్, ప్రింటర్ కేర్ సర్వీసెస్‌లో విద్యార్థులు ప్రతిభ కనబర్చారన్నారు. ఈ కార్యక్రమంలో హిరమండలం, కొత్తూరు మండలాల ఎంఈఓలు కె.రాంబాబు, శ్రీనివాసరావు, ఎంఈఓ-2 సి.హెచ్.తిరుమలరావు, ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణ


జేసీబీతో పునాదులు తీస్తున్న దృశ్యం

ఆమదాలవలస: పట్టణంలోని కొత్తవీధి సమీపంలో గల ప్రభుత్వ స్థలాన్ని పట్టణానికి చెందిన ఓ వ్యక్తి బుధవారం ఆక్రమణకు ప్రయత్నించారు. ఈ స్థలం పట్టణ సమాఖ్య భవన నిర్మాణానికి కేటాయించేందుకు స్పీకర్ తమ్మినేని సీతారాం గతంలో చర్యలు చేపట్టారు. సంబంధిత అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారు. స్థలం కేటాయింపులో జాప్యం జరగడంతో ఆక్రమణదారుడు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి, స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. జేసీబీతో ఆ స్థలాన్ని చదును చేసి, పునాదుల తవ్వేందుకు ప్రయత్నిస్తుండగా మున్సిపల్, సచివాలయ సిబ్బందికి స్థానికులు సమాచారం అందించారు. ఆయా శాఖల సిబ్బంది అక్కడికి చేరుకొని ఆక్రమణను అడ్డుకున్నారు. దీనిపై టీపీఎస్‌కు వివరణ కోరగా.. తాను ఎన్నికల విధుల్లో ఉన్నానన్నారు. పూర్తిగా పరిశీలించకుండా.. ఇప్పుడే ఏం చెప్పలేనని సమాధానం ఇచ్చారు.

పరిశీలకులకు ఫిర్యాదు చేయొచ్చు

- పాతపట్నం ఆర్వో అప్పారావు

పాతపట్నం: సార్వత్రిక ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక పరిశీలకులను కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించిందని పాతపట్నం నియోజకవర్గం ఆర్వో ఎం.అప్పారావు బుధవారం చెప్పారు. పాతపట్నం నియోజకవర్గం పరిధిలో పోటీ చేయనున్న అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ఎన్నికలకు సంబంధించి సందేహాలు, సలహాలు, ఏవైనా ఫిర్యాదులు ఉంటే పరిశీలకులడు జనరల్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారి సందీప్ కుమార్‌కు ఫోన్ 90324 23131 చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. శ్రీకాకుళంలోని అరసవల్లి రోడ్డు, ఇందిరా విజ్ఞాన్ భవనం దగ్గర, సన్ రైజ్ హోటల్‌లో సాయంత్రం 5 నుంచి 6 గంటల లోపు సంప్రదించవచ్చని, నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చని ఆర్వో చెప్పారు.